A1TV NEWS

నేటి
APTEL 2023/16425

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 169 శనివారం 20 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /



## డా.బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరించడం హర్షణీయం

- సీఎం జగన్

-కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రతి గ్రామంలోనూ అంబేద్కర్ ఆశయాలైన విద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సాధించుకున్నాం.

-స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అమెరికాకు ల్యాండ్ మార్క్ గా నిలిస్తే.. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఏ పి ప్రైడ్ గా నిలవనుంది.

-విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డా.. బీఆర్ అంబేద్కర్ 206 అడుగుల విగ్రహావిష్కరణ చేసి జాతికి అంకితం చేసిన సీఎం జగన్.

-అభివృద్ధికి, అభ్యుదయానికి మధ్య అవినాభావ సంబంధం అంబేద్కర్ భావజాలం..ఇది ఆ పెత్తందార్లకు నచ్చదు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ జనవరి 19:
“ఈ రోజు మన విజయవాడను చూస్తుంటే సామాజిక చైతన్య వాడగా కనిపిస్తోంది. ఇది న్యాయ మహా శిల్పం.. ఇటువంటి విగ్రహాన్ని చూసినప్పుడు.. మామూలుగా స్టాట్యూ ఆఫ్ లిబర్టి గురించి మాట్లాడేవారం. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే ఇండియాలో విజయవాడ పేరు మారుమ్రోగుతుంది. జనసంద్రమైన సామాజిక సాధికారతను డా.. బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణలో చూడటం హర్షణీయం. సీఎం జగన్ అంబేద్కర్ ఎప్పటికీ మనకు కనిపిస్తుంటారు. దేశంలో పెత్తందారి, అంటరానితనంపై, కుల వివక్షపై, దుర్మార్గులపై, అక్కచెల్లెమ్మలపై వివక్షలపై పోరాటాలకు ఈ మహామనిషి స్ఫూర్తినిస్తుంటారు” అని సీఎం జగన్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో సీఎం జగన్ ప్రసంగించారు.
విజయవాడ నడిబొడ్డున ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహమని సీఎం జగన్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం ఉన్న స్వరాజ్ మైదానం, ఇప్పుడు స్వేచ్ఛకు, సమానత్వానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు

మిగతాది 4లో...





## చంద్రబాబు బెయిల్ రద్దు విచారణ వాయిదా.

ఆంధ్ర ప్రగతి ఢిల్లీ, జనవరి 19:
స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది సుప్రీంకోర్టు.ఈ కేసుపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అయితే, కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు సమయం కావాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోరారు. స్కిల్ కేసులో 17%ూ% పై ఇటీవలే తీర్పు వెలువడిన నేపథ్యంలో కౌంటర్‌కు సమయం కావాలని చంద్రబాబు తరఫున కోర్టుకు హాజరైన న్యాయవాదులు గుంటూరు ప్రేరణ, గుంటూరు ప్రమోద్ కుమార్‌లు సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. దీంతో విచారణను ఫిబ్రవరి 12వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. ఈ గడువులోగా ఇరు పక్షాలూ తమ వాదనలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది.
కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు దాదాపు 52 రోజులకు పైగా జ్యూడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆ తరువాత ఈ కేసులో చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సీఐడీ అధికారులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ బేలా ఎం త్రివేదీ, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారిస్తోంది.

## ఏపీలో షర్మిల పర్యటన షెడ్యూల్ ఖరారు..



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 19:
ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్‌గా నియమితులైన వైఎస్ షర్మిల.. ఆదివారం నాడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల రెండు రోజుల రాష్ట్ర పర్యటన షెడ్యూల్ వెల్లడయ్యింది.జనవరి 20, 21 తేదీల్లో ఆమె రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ నెల 20న మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో షర్మిల కడపకు బయలుదేరుతారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఇడుపులపాయకు సాయంత్రం 4 గంటలకు చేరుకుని, వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించనున్నారు. ఆ రోజు రాత్రి ఆమె అక్కడే బస చేయనున్నారు.

## సీఎం జగన్ కు షాక్..

## కాంగ్రెస్ వ్యూహం ఇదేనా.?





ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18:
ఏపీ పొలిటికల్ స్క్రీన్ మీద షర్మిల ఎంట్రీ తర్వాత రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి.ఈనెల 21న ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత కీలక నిర్ణయాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఇందులో భాగంగా వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి జగన్‌పై వివేకానంద రెడ్డి భార్య సౌభాగ్యమ్మను కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచాలని నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం. వివేకానంద రెడ్డి హత్య తరవాత రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఎటువంటి విభేదాలు వచ్చాయి? ఏ విధంగా షర్మిల జగన్‌కి మధ్య గ్యాప్ పెరిగిందో ఈ మధ్య చూస్తూనే ఉన్నాం.
అయితే తాజాగా షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇకపై అన్నపై నేరుగా యుద్ధం చేయటానికి డిసైడ్ అయ్యారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే చిన్నమ్మను పులివెందుల నుంచి తన అన్న జగన్ మోహన్ రెడ్డిపై బరిలో ఉంచాలని షర్మిల భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాదు కడప ఎంపీ స్థానం నుంచి కూడా షర్మిల పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఏ ఎంపీ స్థానం కోసమైతే కుటుంబంలో విభేదాలు తలెత్తయో అదే ఎంపీ స్థానానికి షర్మిల పోటీ చేయటం నిజంగా సంచలనమే అవుతుంది. ఒకవైపు కడప నుంచి షర్మిల.. మరొకవైపు పులివెందుల నుంచి సౌభాగ్యమ్మ కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉండడంతో.. వచ్చే ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయని తెలుస్తోంది.
వివేకానంద రెడ్డి భార్య సౌభాగ్యమ్మను బరిలో ఉంచడం వెనుక కాంగ్రెస్ పార్టీ పెద్ద వ్యూహమే ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. పులివెందులలో పాత కాపు ఓట్ బ్యాంకు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాపు ఓటు బ్యాంకును తమ ఖాతాలో వేసుకోవడంతో పాటు వివేకానంద రెడ్డి హత్య సానుభూతి కూడా సౌభాగ్యమ్మకు కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు భావించిన్నారట. ఇందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో కడప ఎంపి స్థానం నుంచి షర్మిల, పులివెందుల ఎమ్మెల్యే స్థానం నుంచి వివేకానంద రెడ్డి భార్య పోటీ చేసే అంశంపై మరో వారం రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
ఇక ఈనెల 21న షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. కాంగ్రెస్ పార్టీలోకి అధికార పార్టీ నుంచి భారీగా వలసలు వచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. దాదాపు 25 మంది వైసీపీ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎంపీలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నట్టుగా తెలుస్తుంది. అంతేకాదు గతంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లుగా ఉన్న లగడపాటి రాజగోపాల్ రెడ్డి, శైలజానాథ్, రఘువీరారెడ్డి వంటి నేతలను కూడా కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెర మీదకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీలో సంచలన మార్పులు రాబోతున్నాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

# దళితులపై జరిగిన దహణకాండను దాచిపెట్టలేవు జగన్ రెడ్డి.

## -నంద్యాల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి19:
మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేదని వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరిగిన దహణకాండను దాచి పెట్టాలని జగన్ చూస్తున్నాడని దళితులపై అనేక దాడులు హత్యలు ఆత్మహత్యలు అత్యాచారాలు శిరోమండనాలు జరిగాయని ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడం దారుణమని,దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి జగన్ ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని
నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్ ను జగన్ అవమాపరిచడన్నారు పెళ్లి కానుక ఇస్తానని మోసం చేశాడని,కరోన సమయంలో మాస్క్ లు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను ఈ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని అదేక్రమంలో దళిత యువకులకు శిరోమండనం చేసిన ఘనత కూడా ఈ ముఖ్యమంత్రికి దక్కుతుందని
దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ తన వెంట తిప్పుకోవడం శోచనియమని కోడి కత్తి డ్రామాతో దళిత యువకుడు శ్రీను ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్న ముఖ్యమంత్రి మంత్రి కనికరించడం లేదని,
నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టడని ఇలా చెప్పుకుంటూ పోతే దళితులను నట్టేట ముంచిన జగన్ దళిత ద్రోహి



అని అన్నారు.
ఇకనైనా దళితులు క్రిస్టియన్లు ముస్లిం మైనారిటీలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు భాస్కర్. ఎస్సీ సెల్ నాయకులు తిమ్మయ్య. ఎస్టీ సెల్ నాయకులు డూమవత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# 21న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:
ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి ఈనెల 21వ తారీఖున నంద్యాల కు రావడం జరుగుతున్నది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు తెలిపారు.ఈ సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వాల్ లైటింగ్ మొదలయ్యి ఇందులోనే కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు.ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పట్టణం లోని సౌజన్య ఫంక్షన్ హాల్ నందు బిజెపి నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లతో అవగాహన కార్యక్రమం అనంతరం బిజెపి పాంప్లెట్లను ఆవిష్కరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం తర్వాత సౌజన్య ఫంక్షన్ హాల్ నందు కార్యకర్తలతో నే కాక కేవలం పబ్లిక్ సర్వీస్ సే కాదు భూకన్వీనర్లు శక్తి కన్వీనర్లు లతో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు అసెంబ్లీ కన్వీనర్లు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు జిల్లా కార్యకర్తలు అందరితో సమావేశం ఏర్పాటు అవుతుంది కావున ఉన్నతాధికారులు బిజెపి అభిమానులు ఈ కార్యక్రమం జయప్రదం చేయవలెనని నంద్యాల బిజెపి కన్వీనర్ అధ్యక్షుడు మధు తెలిపారు.

# నంద్యాలలో ఆదరణకు నోచుకోని భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:
నంద్యాల ప్రధాన కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి నంద్యాల వైఎస్ఆర్సిపి నాయకులు మీ సామాజిక న్యాయం ఏమిటో నిరూపించుకోవాలి. సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం చేసి అంబేద్కర్ పై ఉన్న ప్రేమను తెలియజేశారు.నంద్యాల ఉన్న ప్రధాన కూడలిలలో ఏ స్వాతంత్ర సమరయోధుల, ఏ రాజకీయ నాయకుల విగ్రహాలు1 కంటే ఎక్కువ లేవు కానీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు మూడు ప్రధాన కూడలిలో పెట్టడం జరిగింది.
నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా నంద్యాలలో 3 ప్రధాన కూడలిలలలో 1. శ్రీనివాస సెంటర్ , 2. సాయిబాబా నగర్ సర్కిల్ , 3. చామకాలువ వై జంక్షన్ సర్కిల్ లో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలలో ఏదో ఒకచోట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి మీ సామాజిక న్యాయం ఏమిటో తెలియజేయాలి.
ఎస్సీ ఎస్టీ, లకు సామాజిక న్యాయం చేస్తున్నాము. అంబేద్కర్ ఆశయ సాధనలో నడుస్తున్నాము. అందరికీ సమాన హక్కులు కల్పిస్తున్నాము అని చెప్పే నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు అంబేద్కర్ విగ్రహం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు.
ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు కరిముల్లా మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలో ఒకప్పుడు ప్రజలతో ఎల్లప్పుడు కలకలలాడే ప్రధాన కూడలి అయిన బొమ్మల సత్రం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఉంది బొమ్మల సత్రం బ్రిడ్జి అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేకుండా పోయింది బొమ్మల సత్రం సర్కిల్ కూడా పట్టణానికి ఒక మూలకు ఉండిపోయింది గత రెండు సంవత్సరాల క్రితం వైఎస్ఆర్సిపి నాయకులు పాత అంబేద్కర్ విగ్రహం తొలగించి నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని పనులు మొదలుపెట్టి ఆ పనులను మధ్య లోనే ఆపివేయడం జరిగింది. పనులు మధ్యలో ఆపివేయడంతో దాదాపుగా రెండు సంవత్సరాలుగా అంబేద్కర్ విగ్రహానికి సంచి బట్టలతో మూసి వేయడం జరిగింది. నంద్యాల జిల్లా కావడంతో ఈ నూతన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పై ఎస్సీ ఎస్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నంద్యాల పట్టణంలో ఉన్న ఏదో ఒక ప్రధాన కూడాలిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో, పాత విగ్రహం మరియు నూతన విగ్రహం ఆధారాలకు, అభివృద్ధికి నోచుకోక అలాగే ఉన్నాయి. బొమ్మల సత్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత విగ్రహానికి కొంతమంది దుండగులుధ్వంసం చేసే ప్రయత్నం కూడా చేసినారు




కావున ప్రభుత్వ అధికారులు, అధికారపక్ష నాయకులు వెంటనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు సుల్తాన్, మహమ్మద్ అలీ, నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు హనీఫ్ , ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్ , అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు సలీం, కార్యకర్తలు షేక్షావలి , అన్సర్ పాల్గొన్నారు.

# ఏ.ఆర్ సిబ్బంది పట్టుదలతో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి.

### -ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

### -విధులు సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం.

### -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:
నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్ " ప్రారంభ కార్యక్రమం నంద్యాల జిల్లా పోలీసు ఆఫీసు ఎదురుగా గల మైదానంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్ట పరిదిలో జరుగుచున్న మార్పులు శాంతిభద్రతలో కొత్తగా తలెత్తే సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నిరంతరం మన వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని రాబోయే రోజులలో మన విధులలో మనం ఎదుర్కొనబోయే అవరోదాలను అదిగమించే విదంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని తెలియజేశారు.జిల్లా సాయుధ పోలీసు బలగాలు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి తెలియజేశారు. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం అనేది ఒక రీఫ్రెష్మెంట్ కోర్స్ లాంటిదని మీదైనందిన విధులలో మెరుగుపరుచుకునేందుకు విధులలో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం జరగాలని,ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.ఏ.ఆర్ పోలీసుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలౌతుందన్నారు. ఇందులో భాగంగా ఏఆర్ సిబ్బందికి అందరికీ మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అందరికీ పరీక్షలు చేయించమని తెలిపారు మరియు సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా, ధ్యానం గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.ఫైరింగ్ , డ్రిల్ , కవాతు, మాబ్ కంట్రోల్ , ప్రముఖుల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు.సిబ్బంది సంక్షేమంలో భాగంగా సిబ్బంది ఆరోగ్యపరంగా మరియు సిబ్బంది యొక్క పిల్లలకు మంచి విద్యను ఇవ్వడం కొరకు కృషి చేయాలని పై విషయాలలో ఏవైనా సహాయం కావాలనుకుంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు,ఏ.ఆర్ డి.ఎస్.పి రంగముని, డిపిఓ ఏవో నిజాముద్దీన్, సూపరింటెండెంట్ ఖాదర్ వలీ, రిజర్వు ఇన్స్పెక్టర్ లు సుధాకర్, శ్రీనివాసులు, మంజునాథ్, ఆర్ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు



# కమలాపురం రా కదిలిరా సభ వేదికపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి కమలాపురం జనవరి19:
కమలాపురంలో జరిగిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది సభా వేదిక పైన కడప జిల్లా రాజపాలెం మండలం అబ్జర్వర్ సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి కడప జిల్లా కమలాపురంలో లక్షలాదిమందితో జరిగిన బహిరంగ సభ "రా పిలుస్తుంది" "కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది" కార్యక్రమంలో లక్షల మంది తెలుగు సైన్యం పెద్ద ఎత్తున కడప జిల్లా నుంచి తరలివచ్చి బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో జాతీయ నాయకుడు ,మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకుడు కాబోయే మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు కోట్ల ఆంధ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. నారా చంద్రబాబునాయుడు సైకో జగన్మోహన్ రెడ్డి పైన నిప్పులు చెరిగారు రాష్ట్రాన్ని అధోగతి పాలు పట్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజా సంపదను దోచుకుని రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజుపాలెం అబ్జర్వ్ తాతిరెడ్డి తులసీ రెడ్డి పాల్గొన్నారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పార్లమెంటు అధ్యక్షుడు లింగారెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నంద్యాల వరదరాజు రెడ్డి , జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణరెడ్డి ,పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకుడు పార్థసారథి రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి మాట్లాడడం జరిగింది. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో నంద్యాల నుండి కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, బచ్చు నాగేశ్వరరెడ్డి, న్యాయవాది మల్లేశ్వర్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి ,రామకృష్ణ యాదవ్, హేమేశ్వర్ రెడ్డి, జనసేన



పార్టీ నాయకులు, మరియు టి టి ఆర్ అసోసియేట్ సభ్యులు తదితరులు కమలాపురం సభలో పాల్గొన్నారు.

# నాటుసారా బట్టీల పై పోలీసుల మెరుపు దాడి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జనవరి 19:
నంద్యాల జిల్లా ఎస్ పి కే. రఘువీర్ రెడ్డి, ఆత్మకూరు ఎస్ డి పి ఓ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం. నాగభూషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ ఎన్ తండ గ్రామ పొలిమేరల్లో జరిపిన ఆపరేషన్ లో ఒక వ్యక్తికి చెందిన సుమారు 500 లీటర్ల ఫర్మెంటెడ్ వాష్ (బెల్లం వూట) మరియు 12 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొవడం జరిగింది. బెల్లం వూట ని ధ్వంసం చేయడం జరిగింది.ఈ ఆపరేషన్ లో ఆత్మకూరు యస్ ఐ డి వి నారాయణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.
నాటుసారాయి బట్టీల పైన మరియు చట్ట వ్యతిరేక కార్యకలపాల మీద గట్టి నిఘా ఉంచడం జరుగుతుంది అని హెచ్చరించడమైనది.



# దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:
నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కార్యాలయంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ అధ్యక్షతన సేవా కార్యక్రమం నిర్వహించారు.
బెంగళూరులో వ్యాపారవేత్తగా ఉన్న నంద్యాల వాసి గోళ్ల రాజేష్ సౌజన్యంతో 6 మంది దివ్యాంగ విద్యార్థులకు 20 వేల రూపాయల ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగింది.గత వారం రాజేశ్ సహకారంతో 20 మందికి చంక కర్రలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ఎంపీ వి రమణయ్య, ఉపాధ్యక్షులు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.
దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం కొనసాగిస్తానని రాజేష్ తెలిపారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ రాజేష్ ను సంఘం తరఫున సత్కరించారు.



# వారసత్వ సబ్ కలెక్టర్ బంగ్లాకు 'కొత్త' శోభ.

**- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. -రూ.కోటి ఖర్చుతో 5 ఎకరాల స్థలంలోని పురాతన భవనానికి సరికొత్త రూపు.**

**-జనవరిలోనే సీఎం చేతుల మీదుగా నేషనల్ లా యూనివర్శిటీకి శంకుస్థాపన. -చంద్రబాబు హయాంలో రోడ్లు భవనాల శాఖలో 'భవనాలు' మాయం.**

**-సీఎం జగన్ నాయకత్వంలో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్కిటెక్చర్ బోర్డు' ఏర్పాటు. -అవాస్తవ కథనాలు రాసిన ఓ వర్గం మీడియాకు మంత్రి బుగ్గన చురకలు.**

**-అభివృద్ధి ఏదని ప్రశ్నించేవారికి ఈ భవన పున:నిర్మాణం నిలువెత్తు నిదర్శనం.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల,జనవరి19:
అభివృద్ధి లేదని విష ప్రచారం చేసే ప్రతిపక్షాలకి నంద్యాల జిల్లాలో పునరుద్ధరించిన వారసత్వ సబ్ కలెక్టర్ కార్యాలయ భవన పునర్ నిర్మాణం సమాధానమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. 1896లో కట్టిన సబ్ కలెక్టర్ భవనం, ఆ తర్వాత స్వాతంత్ర్యానికి పూర్వం 1915లో బ్రిటీష్ హయాంలో మరమ్మతుల పనులు చేశారన్నారు. ఆ తర్వాత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అసాంఘీక కార్యకలాపాలకు , కంపచెట్లకు, కుక్కలు, పందులకు ఆవాసంగా పూర్తిగా కూలిపోయే స్థితికి భవనం చేరిన సంగతి నంద్యాల ప్రజలకు తెలుసన్నారు. ఇన్నేళ్ల తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయ భవనాన్ని పునర్నిర్మాణం చేసిందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో ఆయన ఈ భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కేవలం రూ.కోటితో 6వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్ అండ్ బీ శాఖ అద్భుతంగా నిర్మించిందన్నారు. భవనం చుట్టూ 5 ఎకరాల స్థలానికి సంబంధించి ల్యాండ్ స్కేపింగ్ ద్వారా తోటలా మార్చనున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు.అభివృద్ధి ఏదని అవగాహన లేకుండా ప్రశ్నించేవారికి ఈ భవన నిర్మాణం నిలువెత్తు నిదర్శనమన్నారు. జిల్లా ఏర్పాటైన వెంటనే అనేక ఇబ్బందుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ నేతృత్వంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలన అందించడాన్ని మంత్రి బుగ్గన అభినందించారు. అందులో భాగంగా భవన నిర్మాణాలు చేపట్టి సహకరించిన జిల్లా యంత్రాంగం సహా ఆర్ అండ్ బీ శాఖ కృషిని మెచ్చుకున్నారు.
నాలుగేళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తిచేసిందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు.రూ.500 కోట్లతో నంద్యాలలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసి అభివృద్ధికి చిరునామాగా మార్చామన్నారు. నంద్యాల నుంచి కొల్హాపూర్, ఆత్మకూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి, నంద్యాల నుంచి వైఎస్ఆర్ జిల్లాలోని జమ్ములమడుగుకు నేషనల్ హైవే, డోన్ నియోజకవర్గంలో జాతీయ రహదారి వంటి వేలకోట్ల ప్రాజెక్టుల పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టును 1 టీఎంసీ సామర్థ్యం పెంచడమే కాకుండా, గతంలో ఎన్నడూ లేని విధంగా 3 టీఎంసీల నీటిని గాజులదిన్నెకు ఈ ప్రభుత్వం కేటాయింపులుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కర్నూలు నగరానికి తాగునీటి ఇబ్బంది రాకుండా వన్ టౌన్ లో రూ.130 కోట్లతో మురికి నీటిని శుద్ధి చేసే ఎస్టీపీని ఏర్పాటు చేశామన్నారు. వందలాది కోట్లతో కర్నూలులో రహదారులు నిర్మించామన్నారు. రూ.130 కోట్లతో కర్నూలులోని జగన్నాథ గట్టుపై జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు త్వరలోనే సీఎం జగన్ భూమిపూజ చేసేందుకు కసరత్తు జరుగుతుందన్నారు.
గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు.. గెస్ట్ హౌస్ లలో వెయిటర్లు ఎందుకని ప్రశ్నించిన విజనరీ ఆయన అంటూ మంత్రి బుగ్గన సెటైర్లు వేశారు. రోడ్లు భవనాల శాఖలో 'భవనాల'ను చంద్రబాబు సమాధి చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా భవననిర్మాణాల విషయంలో ఒకే రకమైన ప్రామాణికతను తీసుకువచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. అందుకోసం 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్కిటెక్చర్ బోర్డు' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రోడ్లు భవనాల శాఖలో భవనాలు భాగమని నిరూపిస్తూ నంద్యాల జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ఆ శాఖకు పునర్ వైభవం తీసుకువచ్చామన్నారు. కోటి రూపాయాలతో నిర్మించిన సబ్ కలెక్టర్ కార్యాలయ పనుల్లో కాంట్రాక్టర్ తన బంధువని పనులు అప్పగించి అంచనా పెంచినట్లు ఓ వర్గం మీడియా అసత్య ప్రచారం చేయడంపై మంత్రి బుగ్గన ఖండించారు. వాస్తవం అయితే ఏదైనా రాయాలని..అవాస్తవాల ప్రచారం జర్నలిస్టులు, మీడియాకు తగదని ఆయన ఈ సందర్భంగా సూచించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎంఎల్సీ ఇసాక్ బాష,జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు హబీబుల్లా, జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, డీఆర్వో పుల్లయ్య, ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ జిల్లా ఇంజినీర్ ఏ.వి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న లక్ష్యం.

**-ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.**



ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 19:
గోస్పాడు మండలం యళ్లురు గ్రామ పంచాయతీలోని రెండవ సచివాలయం శ్రీనివాసపురంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాల్గొని గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ముంగిటకు పరిపాలనను, ప్రభుత్వ సేవలను చేరువచేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్రకిషోర్ మాట్లాడుతూ శ్రీనివాసపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మన ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని అన్నారు. గత ప్రభుత్వం వలె మాటల ప్రభుత్వం కాదని, ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని అన్నారు. కుల, మతం, ప్రాంతం పార్టీలను చూడకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు నంద్యాల నియోజకవర్గం లో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ అభివృద్ధి ముందుకు సాగుతుందని నంద్యాల నియోజకవర్గంలో ఎప్పుడు లేనంతగా అభివృద్ధి జరుగుతుందని వచ్చే ఎన్నికలలో కూడా జగనన్న ముఖ్యమంత్రి అయితే నంద్యాల మరింత అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం ఉందన్నారు. తెలుగుదేశం నాయకులు ఎలక్షన్ల సమయం ఆసన్నం కావడంతో తప్పుడు పథకాలతో తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో బెక్కం నాగేశ్వరరెడ్డి.రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ భారతి, వై వెంకటేశ్వరరావు, టి శ్రీనివాసరావు, ఎన్ సత్యనారాయణ, ఎన్ నాగేంద్ర, వై జగదీష్, వై శివకృష్ణ, డి సదాశివరావు, డి రామయ్య,రెవిన్యూ సిభంది,సచివాలయ సిభంది,వలేంటరీలు,గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.




# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జనవరి 19:
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమ వివరాలను శ్రీశైలం నియోజకవర్గం, ఆత్మకూరు, మండలం కొట్టాల చెరువు, వడ్ల రామాపురం, గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా వివరించడము జరిగింది.ఈ కార్యక్రమ%శీ% లో వ్యవసాయంలో పంటలకు. మందులను పిచికారి చేసే డ్రోన్ గురించి ప్రజలకు చూపించి అవగాహన కల్పించడం జరిగింది.ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్సలు చేయడం జరిగింది. భారతదేశ%శీ% అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, వివరించే, ప్రభుత్వ క్యాలెండర్ ను , కేంద్ర ప్రభుత్వ%శీ% చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంభందించిన బుక్ లెట్, ను ఆవిష్కరించడం జరిగింది.ఆత్మకూరుమండల ప్రజా పరిషత్ అధి కారి,మోహన్ రావు గారు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామ సర్పంచ్ లు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా పాల్గొని ఉజ్వల గ్యాస్ పథకం కింద లబ్ధిదారులకు ఉచిత కనెక్షన్లను అందజేశారు. అనంతరం మెడికల్ క్యాంపులో పాల్గొని మెడికల్ క్యాంపు గురించి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు.సీనియర్ నాయకులు విశ్వరూప ఆచారి పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం తరఫున నంద్యాల జిల్లా మైక్ కోఆర్డినేటర్ చింతా నాగేశ్వరరావు పాల్గొన్నారు

# అబద్దాలతో జగన్ కాలక్షేపం

అనంతపురం,జనవరి19 :
ప్రజాసేవలో ప్రభుత్వం ముందుకు సాగాలే తప్ప సిఎం జగన్ అబద్ధాల మాటలు చెబుతూ వారిని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌కు ప్రజలే అతనికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తిచేశారు. ప్రజలు విజ్ఞత కలిగిన వారని, జగన్ మొసలి కన్నీళ్లను నమ్మరని చెప్పారు. వైసిపి నేతలు సంయమనం కోల్పోయి మతిలేని మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలు అభివృద్ధికే ఓటు వేస్తారని, అవినీతికి కాదనే విషయం తెలుసుకుని జగన్ ఇప్పటికైనా మారితే మంచిదన్నారు. విభజన తరవాత ఇప్పుడు ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని అన్నారు. అన్నదాతల కుటుంబాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో రాయలసీమలోని అన్ని జిల్లాల్లోని చెరువుల్లో సాగు, తాగునీటిని నింపేందుకు రూ.750 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నీటి సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపామని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల కోట్లు అవినీతి చేసి 12 కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగన్ ఉన్నాడని తెలిపారు. జగన్ ఆర్థిక నేరాల వల్ల ఎంతోమంది అధికారులు, పారిశ్రామిక వేత్తలు రోడ్డున పడ్డారని, జైలు పాలయ్యారని తెలిపారు. అలాంటి నేత ఏలుబడిలో పాలన ఎలా ఉంటుందో ఇప్పుడు ప్రజలకు బాగా తెలిసి వచ్చిందన్నారు.



# గాంధీ హాస్పిటల్ సూపింటెండెంట్ రాజారావు ను కలిసిన పెద్దాపురం దుర్గయ్య

సంగారెడ్డి)
గాంధీ హాస్పిటల్ సూపింటెండెంట్ రాజారావు ను మర్యాదపూర్వకంగా కలసిన ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య. మర్యాదపూర్వకంగా కలసి శాలువా. బొకే అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, డాక్టర్ మారుతీ, విశ్రాంత ఆడిటింగ్ ఆఫీసర్ మల్లయ్య, న్యాయవాది మనోహర్ సన్నీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరించడం హర్షణీయం- సీఎం జగన్

. పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని.. ఎల్లో మీడియాను చూస్తే పాత్రికేయం ఏ స్థాయికి పడిపోయిందో అనిపిస్తుందని సీఎం జగన్ మండిపడ్డారు. పేదలు చదివే ప్రభుత్వ స్కూళ్లు పట్టికోకపోవడం అంటరానితనమేనని, పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడం కూడా అంటరానితనమేనని, పేదపిల్లలకు ట్యాబ్‌లు ఇస్తుంటే కుట్రపూరిత వార్తలు రాయడం అంటరానితనమేనని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదని. మన ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిస్తే పెత్తందారులకు నచ్చడం లేదని. అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదని సీఎం జగన్ దుయ్యబట్టారు.



"మనందరి ప్రభుత్వం ఈ విగ్రహాన్ని 56 నెలల్లో అడుగడుగునా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 206 అడుగుల విగ్రహం నిర్మించింది. అంబేద్కర్ జన్మించిన 133 సంవత్సరాల తరువాత, ఆయన మరణించిన 68 సంవత్సరాల తరువాత కూడా ఈ విగ్రహాన్ని స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ కింద ఈ రోజు కూడా ఏర్పాటు చేసుకుంటున్నాం. ఆలోచన చేయండి. ఎందుకు చేస్తున్నామంటే కారణం..ఈ విగ్రహం వేల సంవత్సరాల దేశ సామాజిక చరిత్రను, ఆర్థిక చరిత్రను, మహిళా చరిత్రను మార్చిన ఓ సంఘ సంస్కర్త. మరణం లేని ఓ నేత విగ్రహం ఈ రోజు విజయవాడలో ఆవిష్కృతమవుతుంది.

విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 75వ రిపబ్లిక్ డేకు వారం ముందు మనం ఆవిష్కరిస్తున్న అంబేద్కర్ మహా శిల్పం. ఈ విగ్రహాన్ని చూసినప్పుడల్లా పేదల హక్కులకు, మహిళల హక్కులకు, మానవ హక్కులకు, సమానహక్కుల ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. అంబేద్కర్ అంటారాని తనంపై, అధిపత్యంపై తిరుగుబాటకు భావజాలంగా ఈ విగ్రహం కనిపిస్తుంది. సమ సమాజ భావాలకు నిలువెత్తు రూపంగా కనిపిస్తుంటారు. రాజ్యాంగ హక్కుల ద్వారా, రాజ్యాంగ న్యాయాల ద్వారా నిరంతరం కాపాడే మహా శక్తిగా ఆయన కనిపిస్తుంటారు.

తమ గొంతు వినిపించలేని అట్టడుగున వర్గాలకు, ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలని, వారికి రిజర్వేషన్లు కల్పించాలని, చరిత్రగతినిమార్చిన కారకులు అంబేద్కర్. ఈ రోజు దళితజాతి నిలబడిందన్నా కూడా, రిజర్వేషన్లు కల్పించి వారిని ఒక తాటిపై నిలిపింది ఒక్క అంబేద్కర్‌స్ఫూర్తినే." అని సీఎం పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా వేరు వేరురూపాల్లో అంటరానితనం ఉందని సీఎం జగన్ అన్నారు. అంటరానితనం అంటే ఫలాన వ్యక్తులను భౌతికంగా ముట్టుకోవడమే కాదు. పేదలు ఏ బడిలో చదువుకుంటున్నారో ఆ ప్రభుత్వ బడిని పాడుబడేలా పెట్టడం కూడా అంటరానితనమేనని, డబ్బులు ఉన్న పిల్లలకు ఒక మీడియం, పేదలకు మరో మీడియం అంటూ వివక్ష పాటించడమే అంటరానితనమని రూపం మార్చుకున్న అంటరానితనం ఇదని సీఎం జగన్ వివరించారు. ఈ రోజుకు కూడా ఈ పెత్తందార్లు వారి పత్రికల్లో అంబేద్కర్ తెలుగు మీడియం మాత్రమే ఉండాలన్నట్లు, ఈ పెత్తందార్ల పిల్లలు మాత్రమే ఇంగ్లీష్ మీడియం చదవాలని, అంబేద్కర్ చదువుకుంది ఇంగ్లీష్ మీడియంలోనేనని, 4వ తరగతి ఆయన పాస్ అయినప్పుడు ఆయన బంధువులు పండుగ చేసుకున్నారని ఎగతాళి చేసిన వాళ్ళు ఏ మాత్రం వృత్తి విలువలు పాటిస్తున్నారని సీఎం జగన్ ప్రశ్నించారు. కానీ ఈ ఈనాడు పత్రిక ముసుగులో తాము పాటించే ఈ అంటరానితనాన్ని అబద్ధాలతో మేకప్ వేయాలని దుర్మార్గంగా ఆలోచన చేస్తున్నారని, ఇలాంటి వారు చరిత్రను వక్రీకరిస్తూ రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.

"పేద కులాలు ఎప్పటికీ తమ పొలాల్లో పనివారిగానే ఉండాలట. తమకు సేవలకులుగా ఉండిపోవాలట. చిన్న చిన్న వ్యాపారాలు, వృత్తులు చేసేవారిగానే వారు మిగిలిపోవాలట. ఇలాంటి ఆలోచనలు ఉన్నవారంతా రూపం మారిన అంటరానితనమే. పేదలకు ఉచిత వైద్యం అందే ఆసుపత్రులను నీరుగార్చడం, ఆర్టీసీని ప్రైవేట్‌కు అమ్మేయాలనుకోవడం రూపం మారిన అంటరానితనమే. ఏ పౌరసేవలు అందాలన్నా పేదలు లంచాలు ఇచ్చుకుంటూ, కార్యాలయాల చుట్టూ తిరగడం కూడా రూపం మార్చుకున్న అంటరానితనమే. అవ్వాతాతలకు పింఛన్లు కావాలన్నా, రైతులకు ఎరువులు కావాలన్నా పెద్ద పెద్ద క్యూలైన్లలో నిలబడి చివరికి గుండె ఆగినా ఆ పాలకుల మనసు మారలేదు. ఇవన్నీ కూడా అంటరానితనంలో భాగమే. ఎస్సీల అసైన్డ్‌భూములను కూడా కాజేసి గజాల చొప్పున అమ్ముకోవాలని, రాజధాని ప్రాంతంలో పేదలకు చోటు లేకుండా చేయడం కూడా రూపం మార్చుకున్న అంటరానితనమే" అని సీఎం జగన్ విమర్శించారు.

పేదలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక సమతుల్యం దెబ్బతింటుందని కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. ఇది కూడా రూపం మార్చుకున్న అంటరానితనమే. మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం వద్దని కోర్టుల్లో పిటిషన్లు వేస్తున్నారు. ఇది కూడా రూపం మార్చుకున్న అంటరానితనమే. పేదలకు ట్యాబ్‌లు ఇస్తే చూడకూడనివి చూస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది కూడా రూపం మార్చుకున్న అంటరానితనమే" అని సీఎం తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అవుతున్నా కూడా రూపం మార్చుకున్న అంటరానితనంపై ఈ 56 నెలలుగా మనం చేస్తున్న ఒక సామాజిక, ఆర్థిక, రాజకీయ యుద్ధానికి నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ విగ్రహమేనని సీఎం అన్నారు. ఈ విగ్రహం దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహమని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇది 81 అడుగుల వేదికపై ఏర్పాటు చేశామని, 206 అడుగుల ఎత్తైన ఈ విగ్రహం ప్రపంచంలోనే అతిపెద్దది అని తెలిపారు. తరతరాలు కూడా ఆకాశమంతటి మహానుభావుడి వ్యక్తిత్వాన్ని గుర్తు చేసుకోవాలని, ఆయన జీవిత చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలని, అభివృద్ధికి, అభ్యుదయానికి మధ్య అవినాభావ సంబంధం అంబేద్కర్ భావజాలం..ఇది మన పెత్తందార్లకు నచ్చదని అన్నారు.

దళితులకు చంద్రబాబు సెంట్ భూమి ఇచ్చింది లేదు, అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించింది అంతకన్నా లేదు. చంద్రబాబుకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీపై ఏ కోశానా కూడా ప్రేమే లేదని, ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అని సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అంటుంటే..గ్రామాల్లో ఎస్సీలు ఎలా బతుకుతారు సీఎం జగన్ మండిపడ్డారు. మనం పేదలు బాగుండాలని ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామని,. రాష్ట్రంలో ఎప్పుడు జరగని విధంగా ఇళ్ల పట్టాలు ఇచ్చామని తెలిపారు. పెత్తందారి పార్టీలకు, పెత్తందారీ నాయకులకు చదువుకునే పిల్లలకు అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, గోరుముద్దా, ట్యాబులు ఇవ్వాలని, ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పించాలని , డిజిటల్ క్లాస్ రూములు, ఐఎఫ్ ఏర్పాటు చేయాలని, మన బడుల రూపురేఖలు మార్చాలని ఇలాంటి వారికి ఎందుకు అనిపిస్తుందని ప్రశ్నించారు. పెత్తందారి పార్టీలకు దిశా యాప్ తీసుకురావాలని, వైయఆర్ చేయూత, ఆసరా, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎందుకు అనిపిస్తుంది. ఎప్పటికీ అనిపించదని దుయ్యబట్టారు.

పెత్తందారి పార్టీలకు, నాయకులకు మన రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, రైతు భరోసా సాయం చేయాలని, ఆర్‌బీకే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎందుకు అనిపిస్తుంది.

పేదలకు వైద్యం, మెరుగైన వైద్యం అందించాలని పెత్తందార్లకు ఎందుకు ఉంటుంది. గ్రామ స్థాయిలోనే విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రుల రూపురేఖలు మార్చాలని ఎందుకు అనిపిస్తుంది. ఏకంగా 53 వేల మంది డాక్టర్లను నియమించాలని ఈ పెత్తందారీ పార్టీలకు ఎందుకు అనిపిస్తుంది.

గ్రామ స్థాయిలోనే వివక్ష లేని, లంచాలు లేని వ్యవస్థను తీసుకురావాలని, గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకురావాలని పెత్తందారీ పార్టీలకు ఎందుకు అనిపిస్తుంది.ఆలోచన చేయండి.

ఈ పెత్తందారీ పార్టీలకు, నాయకులకు నామినెటెడ్ పోస్టులు, కాంట్రాక్టు పనులను నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలకు 50 ఇవ్వాలని వారికి ఎందుకు అనిపిస్తుంది.

మీ బిడ్డ మంత్రి మండలిలో నాలుగు డిప్యూటీ సీఎంపదవులు మనం ఇచ్చాం. ఏకంగా 68 శాతం మంత్రి పదవులు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు మనం ఇస్తే..సామాజిక పరంగా దేశ చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా ఈ 56 నెలల్లో అడుగులు పడ్డాయి. స్పీకర్‌గా బీసీ నాయకుడు, శాసనమండలి చైర్మన్‌గా ఓ ఎస్సీ నాయకుడిని నియమించాం. డిప్యూటీ చైర్‌పర్సన్‌గా ఓ మైనారిటి మహిళను నియమించాం,

-మన పార్టీ శాసన మండలిలో 43 మందిలో 29 మంది నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలే. జెడ్పీ చైర్మన్లుగా నా అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలే. 17 మున్సిపల్ మేయర్లలో 12 మంది నా నా అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలే ఉన్నారు. 84 పురపాలక సంఘాల్లో 58 నా ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు మున్సిపల్ చైర్మన్లుగా ఉన్నారు. 196 మార్కెట్ కమిటీ చైర్మన్లలో 117 మంది నా నా నా వర్గాలే ఉన్నారు. 137 కార్పొరేషన్ పదవుల్లో నా నా అని పిలుచుకునే నా అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలే ఉన్నారు. రాజకీయ పదవుల్లో సగానికి పైగా నా అక్క చెల్లెమ్మలు ఉన్నారని ఈ రోజు గర్వంగా చెబుతున్నాను.

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 56 నెలల్లో ఏకంగా 2.10 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. ఇందులో 87 శాతం నా నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీ తమ్ముళ్లు, చెల్లెల్లు ఉన్నారు.

ఈ రోజు ఈ పెత్తందారీ పార్టీలకు, నాయకులకు నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీల కోసం నవరత్నాల పాలన అందించాలని కడుపులో ఉన్న బిడ్డ నుంచి పండు ముసలి అవ్వతాతల వరకు ప్రేమానురాగాలు పంచాలని వీరికి ఏ రోజైనా అనిపించిందా? మీ బిడ్డ పాలనలో రూ.2.45 లక్షల కోట్లు నేరుగా బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నాను. రాష్ట్రాన్ని దోచుకునేందుకు మాత్రమే, పదవులు కావాలని ఆకాంక్షించే ఈ పెత్తందారీ నాయకులకు ఇలా బటన్ నొక్కి రూ.2.45 లక్షల కోట్లు ఇవ్వవచ్చు అని ఏ రోజైనా ఆలోచన చేశారా? ఇవన్నీ కూడా సామాజిక న్యాయాన్ని అందించడంలో విప్లవంగా పుట్టిన వ్యవస్థలు. ఈ రోజు గ్రామ స్థాయిలో చిక్కటి చిరునవ్వులతో వలంటీర్లు కనిపిస్తారు. ప్రతి ఒక్కరిని చేయ్యి పట్టుకుని నడిపిస్తున్నారు. గ్రామ స్వరాజ్యం అంటే ఇది అని దేశానికి చూపిస్తున్నారు.

విప్లవంగా పుట్టిన వ్యవస్థలు మనం ఆచరించే విధానాలకు ప్రతిరూపంగా ఈరోజు మనం నిర్మించుకున్న అంబేద్కర్ విగ్రహమని గర్వంగా చెబుతున్నాను. మీ బిడ్డ ప్రభుత్వం, మీ కష్టం తెలిసిన ఈ ప్రభుత్వం ప్రతి గ్రామంలో కూడా మార్పులు కనిపిస్తున్నాయి. ఇంటింటా ఓ చదువుల విప్లవం, సాధికార విప్లవం కనిపిస్తుంది. ప్రతి గ్రామంలో పరిపాలన సంస్కరణలు, పారిశ్రామిక విప్లవం కనిపిస్తుంది. వైద్య ఆరోగ్య రంగంలో ఎప్పుడూ ఊహించని విధంగా మార్పు జరిగింది. డిజిటల్ లైబ్రరీలు కనిపిస్తున్నాయి. పేదల అభివృద్ధి, అభ్యున్నతికి దేవుడి దయ, ప్రజలందరీ చల్లని దీవెనలు కలకాలం ఉండాలని ఆ మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నానని సీఎం జగన్ తన ప్రసంగాన్ని ముగించారు

## రాతియుగం కావాలా.. స్వర్ణయుగం కావాలా..?

# మీరే తేల్చుకోండి

## చంద్రబాబు.

ఆంధ్ర ప్రగతి వెంకటగిరి/ కమలాపురం జనవరి 19:

మరో 82 రోజుల్లో రానున్న ఎన్నికల్లో రాతియుగాన్ని తలపించే జగన్ పాలన కావాలో, తెలుగుదేశం- జనసేన ఇచ్చే స్వర్ణయుగం పాలన కావాలో తేల్చుకోవాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు.రా కదలి రా పేరుతో నిర్వహించే సభల పరంపరలో భాగంగా ఈరోజు ఆయన తిరుపతి జిల్లా వెంకటగిరి సభలో పాల్గొన్నారు. ఆ సభలో చంద్రబాబు మాట్లాడుతూ%ొా% సమాజంలోని ఏ వర్గాన్ని వదలకుండా దోచుకుంటున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఓటును వజ్రాయుధంగా వినియోగించాలన్నారు. అలవికానీ హామీలు ఇచ్చి ఒక్క అవకాశం ఇవ్వండి అంటే నమ్మి అధికారం అప్పగించినందుకు కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చోపెట్టినట్టు అయ్యిందన్నారు.

ఈ సందర్భంగా కనకపు సింహాసనంపై శునకంను కూర్చుండబెట్టి.. అనే సుమతి శతక పద్యాన్ని చదివి వినిపించారు. తాను వెంకటగిరి-శ్రీసిటీ-తిరుపతి మధ్య ప్రాంతాన్ని ఇండస్ట్రీయల్ హబ్ గా చేయాలని చూస్తే జగన్ రకరకాల మాఫియాలతో దోపిడీ చేసాడని ఆరోపించారు. ఇందుకు తగినట్టుగా తిరుపతి లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని సూళ్లూరుపేట, గూడూరు, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు ఇసుక, గనుల దోపిడీ, భూకబ్జాలతో దోచుకుంటున్నారని విమర్శించారు. తప్పు అన్నందుకు వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని పక్కన పెట్టి మరో దోపిడీదారును ఇన్ ఛార్జ్ చేశారన్నారు. సత్యవేడు ఎమ్మెల్యేను రబ్బర్ స్టాంప్ గా మార్చిన మైనింగ్ డాన్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారంతో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి రాతియుగం పాలన అందిస్తున్న జగన్ కావాలో, అన్ని వర్గాలకు మేలుచేస్తూ అభివృద్ధి సంక్షేమం అందించే తెలుగుదేశం %--% జనసేన ఉమ్మడి పాలన అందించే స్వర్ణయుగం పాలన కావాలో తేల్చుకోవాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు. 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్ళు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తాను ఎన్నో పదవులు చూశానని, ఇప్పుడు రాష్ట్రం భవిష్యత్ కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉంటానని, తనకు పదవుల కన్నా రాష్ట్ర సంక్షేమమే ముఖ్యమని అన్నారు.




తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఆ పార్టీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. కడప జిల్లా కమలాపురంలో నిర్వహించిన 'రా..కదలిరా' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాయలసీమను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. చెల్లికి న్యాయం చేయలేని వారు.. ప్రజలకేం చేస్తారని ప్రశ్నించారు. విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని ధ్వజమెత్తారు.

"గతంలో ఇచ్చిన సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయి? వైకాపా నేతలు ఇసుక నుంచి తైలం తీస్తారు. పెన్నా నది నుంచి ఇసుకను దొంగ రవాణా చేస్తున్నారు. 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టి జగన్ పొట్ట నింపుకొంటున్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం వచ్చింది. జగన్.. మందు బాబులనూ మోసం చేశారు. ఆర్టీసీ, కరెంటు ఛార్జీలు పెంచారు. చెత్తపై పన్ను వేసిన సీఎంగా జగన్ చరిత్రలో నిలిచారు. మేం ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పైసా పెంచలేదు. వైకాపా వచ్చాక బాదుడే బాదుడు. ఐదేళ్లలో పేదవాడిపై మోయలేని భారం వేశారు. ఎన్నికలకు ముందు 200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితం అన్నారు.. ఇచ్చారా?



తెలుగుదేశం పార్టీకి పాలన ఎలా చేయాలో తెలుసు. సంపద ఎలా సృష్టించాలో, పేదవాడికి ఎలా న్యాయం చేయాలో తెలుసు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నా. కడప స్టీల్ ప్లాంట్‌కు రెండు సార్లు రిబ్బన్ కట్ చేశారు. రిబ్బన్‌లు కట్ చేయడం, రంగులేయడం, పథకాలకు పేర్లు పెట్టుకోవడంపై ఉన్న శ్రద్ధ పనిమీద లేదు. రాయలసీమను రతనాల సీమ చేసే బాధ్యత నాది. కాలువల్లో నీళ్లు కాదు.. రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. గోదావరి నీళ్లు బనకచర్లకు రావాలనేదే నా లక్ష్యం. నీళ్లు తప్ప రాయలసీమకు అన్ని అనుకూలతలు ఉన్నాయి. ఉపాధి కోసం మీరు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. ఇక్కడి ప్రాజెక్టుల కోసం తెదేపా ప్రభుత్వం ఖర్చు చేసిన దాంట్లో 20శాతం కూడా ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు" అని చంద్రబాబు విమర్శించారు.